ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 22.09.2017 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. వారణాసిలోని బడా లాల్‌పూర్‌లో చేనేత కార్మికులు, వృత్తికళాకారుల కోసం దీన్‌దయాల్ హస్తకళాసముదాయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభించారు.

   Prime Minister Narendra Modi inaugurates the Deendayal Hastkala Sankul, for weavers and handicraft workers in Bada – Lalpur and other projects in Varanasi.

2. రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఈరోజు నాగ్‌పూర్‌లోని దీక్షాభూమి సందర్శించి, బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

   President Ramnath Kovind Visits Deekshabhoomi to pay respects to Bharat Ratna Babasaheb Dr. Bhimrao Ambedkar in Nagpur.

3. జిఎస్‌టి పన్ను అమలు ప్రారంభదశలో అనుకున్న దానికంటే సజావుగా జరుగుతోందని ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారు.

   Finance Minister Arun Jaitely says, implementation of the Goods and Services Tax regime is going smoother than expected in initial phase.

4. ఇండోనేషియాలోని బాలీ ద్వీపంలో అగుంగ్ అగ్ని పర్వతం లావా ఎగజిమ్ముతుండడంతో దాదాపు ఆరువేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

   In Indonesia, nearly six thousand residents evacuated from villages near an active volcano, Mount Agung on Bali Island.

--------------

1. PM – VARANASI :

వారణాసిలోని బడా లాల్‌పూర్‌లో దీన్‌దయాళ్ హస్తకళా సముదాయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు జాతికి అంకితం చేశారు. తన నియోజవకర్గంలో రెండు రోజులపాటు పర్యటిస్తున్న మోదీ కొంతమంది చేనేత కార్మికులు, హస్తకళా కార్మికులను సత్కరించారు. 300 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన హస్తకళా భవన సముదాయం ద్వారా కళా ఉత్పత్తుల వ్యాపారాన్ని ప్రోత్సహిస్తామనీ, కళాకారుల నైపుణ్యాలకు ఒక వేదిక లభిస్తుందనీ ప్రధానమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు దీనితో మెరుగౌతాయని ఆయన చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మోదీ చెప్పారు. సమాచార ప్రసార శాఖ మంత్రి స్మృతి ఇరానీ, జౌళిశాఖ సహాయ మంత్రి అజరు కాంతితా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి వీడియో లింక్ ద్వారా మహాయానా ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు. ఈ రైలు వారణాసికి గుజరాత్‌లోని సూరత్, వడోదరాకీ మధ్య నడుస్తుంది. ఉత్కర్ష్ బ్యాంకు కేంద్ర కార్యాలయం భవనానికి కూడా నరేంద్రమోదీ శంఖుస్థాపన చేశారు.

-------------

2. PRESIDENT:

రాష్ట్రపతి రాంనాథ్‌కోవింద్ ఈరోజు మహారాష్ట్ర నాగపూర్‌లోనీ దీక్షా భూమిని సందర్శించి భారతరత్న డా|| బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మహారాష్ట్ర గవర్నర్ సి.హెచ్. విద్యాసాగరరావు, ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవీస్, కేంద్రమంత్రి నితీష్ గడ్కరీ, రాష్ట్ర ఇంధన శాఖమంత్రి చంద్రశేఖర బలానాకులే, మేయర్ నందా జికర్ ఆయన వెంట ఉన్నారు. కాంప్టిలో డ్రాగన్ పాపెస్ దేవాలయంలో విపాసన ధ్యాన కేంద్రాన్ని కూడా రాష్ట్రపతి ప్రారంభించారు.

-------------

3. INDIA – PAK DGMO:

భారత - పాకిస్తాన్ దేశాలు ఈరోజు డిజిఎంఓ స్థాయి చర్చలు జరిపాయి. జమ్ము కశ్మీర్ సెక్టార్‌లో పాకిస్తాన్ రేంజర్లు పాల్పడిన కాల్పుల విరమణ ఉల్లంఘన అంశాలన్నింటికి భారత్ డిజిఎంఓ ప్రస్తావిస్తూ భద్రతాదళాలు కేవలం సరైన విధంగా స్పందించాయని చెప్పారు. భారత దళాలు, పౌరులను లక్ష్యంగా కాల్పులు జరపలేదని అమృత్ సరిహద్దు వెంట పాకిస్తాన్ సైనిక స్థావరాలకు సమీపం నుంచి చొరబాటుకు యత్నించిన సాయుధ చొరబాటుకు దారులపై మాత్రమే బిఎస్ఎఫ్ దళాలు చర్యలు తీసుకున్నాయని కూడా ఆయన వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ సైనిక శిబిరాల మద్దతుతోనే చొరబాట్ల వైఖరి కొనసాగుతుందని కూడా డిజిఎంఓ తెలియజేసింది. భారత సైన్యం నిబద్ధతగల సైన్యమని తమ బలగాలను ప్రాణహానికి దారితీసే ఏ సంఘటనపైన అయినా ధీటైన రీతిలో

తిప్పికొట్టే హక్కు తమ సైన్యానికి ఉందని ఆయన చెప్పారు. పాకిస్తాన్ వైపు నుంచి సంయమనం ఉంటే నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం శాంతి సామరస్యాలు పాటిస్తుందని ఆయన తెలిపారు.

-------------

4. J & K – ARREST:

జమ్ము కశ్మీర్ రాంబాన్ జిల్లా బని హాల్ ప్రాంతంలో బుధవారం ఎస్ఎస్‌బి పార్టీపై దాడిలో ప్రమేయం ఉన్న ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు చేశారు. ఎస్ఎస్‌బి జవాన్‌పై దాడి కేసుకు సంబంధించి గజనాఫర్, అధిపలను అరెస్టు చేశామని, ఈ దాడిలో ఎస్ఎస్‌బి జవాను మృతి చెందగా మరోకరు గాయపడ్డారని పోలీసు వర్గాలు ఆకాశవానికి తెలియజేశారు.

-------------

5. RAVI SHANKAR JUDICIARY :

మనదేశంలో అధికార వ్యవస్థను రాజ్యాంగంలో స్పష్టంగా నిర్వచించారని ఎన్నుకున్న నేతలు పాలన జరిపేలా వెసులుబాటు కల్పించాలని న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ అన్నారు. సుపరిపాలన, అభివృద్ధి మానవ హక్కులు అనే శీర్షికతో న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ ఆయన, ఇటీవలి కాలంలో కోర్టులు పరిపాలన బాధ్యతను భుజానికెత్తుకుంటున్నాయనీ, ఇది సరైన పద్ధతి కాదనీ అన్నారు. పరిపాలన, జవాబుదారీతనంతో జరిగేలా చూసేందుకు కోర్టులు రాజ్యాంగ వ్యతిరేకమైన చట్టాలను కొట్టిపేయాలి కానీ, పాలన మాత్రం ఎన్నుకున్న ప్రభుత్వాలే నిర్వర్తించాలని మంత్రి అభిప్రాయడ్డారు. సుపరిపాలనకు జవాబు దారీతనం పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం మూడు కీలక అంశాలని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. ప్రజలను సాధికారులను చేసేందుకు గాను డిజిటల్ పాలన కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మంత్రి చెప్పారు.

-------------

6. AGRI – MELA:

ఉత్తరప్రదేశ్‌లోని మధురలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతాబ్ది కృషి ఉన్నతి మేళాను వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. 18 రాష్ట్రాలకు చెందిన రైతులు, తోటల పెంపకం, వ్యవసాయం, పశుపోషణ, పాడిపరిశ్రమకి, చెందిన వారు ఈ నాలుగు రోజుల ప్రదర్శనలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2016-17 సంవత్సరంలో పప్పుధాన్యాల ఉత్పత్తి 16.35 మిలియన్ టన్నుల నుంచి 22.40 మిలియన్ టన్నులకు పెరిగిందనీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి 265 మిలియన్ టన్నుల నుంచి 273.38 మిలియన్ టన్నులకు పెరిగిందనీ చెప్పారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాధామోహన్ సింగ్ చెప్పారు.

-------------

7. JAITLEY – GST:

వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) అమలు ప్రారంభదశలో ఊహించిన దానికంటే సజావుగా జరుగుతోందని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. ముంబాయిలో ఈ రోజు భారతీయ బ్యాంకుల సంఘం 70వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన, కేంద్రానికి, రాష్ట్రాలకూ మధ్య నిర్ణయాత్మక వ్యవస్థను హేతుబద్ధం చేశామనీ, రోజువారీ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన యంత్రాంగం కూడా పటిష్టంగా పనిచేస్తోందనీ చెప్పారు. జిఎస్‌టి నెట్‌వర్క్ పరిధిలోకి వచ్చేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని జైట్లీ చెప్పారు. నోట్ల రద్దు భారతీయులు డబ్బు ఖర్చు పెట్టే పద్దతినీ, ఆదా చేసే పద్దతినీ మార్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్న విధాన నిర్ణయమని ఆర్థికమంత్రి చెప్పారు.

-------------

8. INDONESIA - VOLCANO:

ఇండోనేషియా బాలి దీవిలో సంభవించిన అగ్ని పర్వత విస్పోటనంతో సమీప గ్రామం నుంచి వేలాది మంది ప్రజలను తరలించారు. తూర్పు బాలి మౌంట్ అగూంగాలో అగ్ని పర్వత విస్పోటం సమీపంలో సుమారు 6 వేల మంది ప్రజలను ఇప్పటి వరకు తరలించినట్లు అధికారులు చెప్పారు. గనీభవించిన లావా భూమి ఉపరితలంపైకి వెదజల్లడంతో ప్రకంపనలకు కారణమవుతున్నదని అగ్నిపర్వత విస్పోటన తీవ్రత అధికంగా ఉన్నదని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఈ ప్రాంతం ఆరు కిలోమీటర్ల పరిధిలో పర్యాటకులు, ఈ ప్రాంతానికి ప్రజలు వెళ్ళడం మానివేయాలని అధికారులు హెచ్చరించారు. అయితే బాలి అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు యధావిధిగా నడుస్తున్నాయని చెప్పారు.

-------------